



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ కృష్ణా
బుధవారం 3 సెప్టెంబర్ 2025 పేజీలు 8

## అమరావతి ఇమేజ్‌ను పెంచేలా...

# విజయవాడ ఉత్సవ్

- సమష్టి కృషితో ఉత్సవాల్లో భాగస్వాములమవుదాం
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 2, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నవ్య రాజధాని అమరావతి పేరు ప్రతిష్టలు పెరిగేలా సమష్టి కృషితో విజయవాడ ఉత్సవ్‌ను నిర్వహిద్దామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ఏవీఎస్ రెడ్డి మిగతా 2లో

# సంపూర్ణతా అభియాన్ సారథులకు ఘన సత్కారం



- ఆకాంక్షిత మండలాల ప్రగతికి నీతి ఆయోగ్ పట్టం
- అధికారులకు బంగారు పతకాలు, ప్రశంసా పత్రాలు ప్రదానం
- ఆకాంక్షిత మండలాలు ఆదర్శ మండలాలుగా నిలవాలి
- 40 సూచికల్లోనూ సంపూర్ణ అభివృద్ధి సాధించాలి
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్
- ఈ విజయం కోహినూర్ లాంటి కలెక్టర్ పనితీరుకు దక్కిన గౌరవమని ప్రశంస

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 2, మేజర్ న్యూస్:** జిల్లాలోని కేంద్రం ప్రకటించిన ఇబ్రహీం పట్నం, పెనుగంచిప్రోలు ఆకాంక్షిత మండలాలు.. ఆదర్శ మండలాలుగా ప్రపంచం ముందు, భారత దేశం ముందు సగర్వంగా నిలవాలని, కోహినూర్ లాంటి కలెక్టర్ లక్ష్మీశ నేతృత్వంలోని అధికార యంత్రాంగం కృషివల్లే ఈ రెండు మండలాలకు నీతి ఆయోగ్ బంగారు పతకాలు లభించాయని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. 2023, జనవరి 7న గౌరవ ప్రధానమంత్రి ఆకాంక్షిత బ్లాక్స్ కార్యక్రమం (ఏబీపీ)ని ప్రారంభించి.. సామాజిక, ఆర్థిక, మానవాభివృద్ధి సూచికల్లో అభివృద్ధి సాధించేలా దేశ వ్యాప్తంగా 500 బ్లాక్‌లను ప్రకటించారు. ఇందులో ఎన్టీఆర్ జిల్లాకు సంబంధించి ఇబ్రహీం పట్నం, పెనుగంచిప్రోలు బ్లాక్‌లు/మండలాలు ఉన్నాయి. మిగిలిన మండలాలతో సమానంగా ప్రగతి సాధించేలా ప్రత్యేక దృష్టిపెట్టి.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు, వనరులను సమర్థవంతంగా ఉపయోగించడం జరుగుతోంది. మొత్తం 40 సూచికల్లో ప్రగతిని ఎప్పటికప్పుడు మదిస్తూ.. మెరుగైన ప్రణాళికలను అమలుచేస్తూ ముందుకెళ్లడం జరుగుతోంది. తాజాగా ఈ రెండు మండలాలు ఆరు సూచికల్లో (గర్భిణీల రిజిస్ట్రేషన్ – వైద్య సేవలు, హైపర్ టెన్షన్ స్క్రీనింగ్, డయాబెటిస్ స్క్రీనింగ్, గర్భిణీలకు పోషకాహారం, భూసార పరీక్ష కార్డుల జారీ, స్వయం సహాయక సంఘాల రివాల్వింగ్ ఫండ్) 100 శాతం ఫలితాలు మిగతా 2లో...

# సమైక్యాంధ్ర ఉద్యమానికి అండగా నిలిచిన వ్యక్తి హరికృష్ణ

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ

**గన్నవరం, సెప్టెంబర్ 2, మేజర్ న్యూస్ :** సమైక్యాంధ్ర ఉద్యమానికి అండగా నిలిచిన వ్యక్తి హరికృష్ణ అని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అభిప్రాయపడ్డారు. నందమూరి హరికృష్ణ 69వ జన్మదినం పురస్కరించుకొని ఎన్టీఆర్ స్వగ్రామమైన నిమ్మకూరులో మంగళవారం ఉదయం ఏర్పాటు చేసిన మెగా వైద్యశిబిరం, రక్తదాన శిబిరం ప్రారంభోత్సవంలో యార్లగడ్డ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో యార్లగడ్డ ప్రసంగిస్తూ శక్తివంతమైన నాయకులు అత్యంత శక్తివంతమైన ప్రదేశాల నుండి మిగతా 2లో...






# స్వమిత్వతో గ్రామాల్లో భూ సమస్యలకు పరిష్కారం

### కృష్ణాజిల్లా కలెక్టర్ డీ కే బాలాజీ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** స్వమిత్వ సర్వేతో గ్రామాలలోని భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ సమిష్టిగా అంకితభావంతో సర్వేను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ రెవిన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం నగరంలోని రెవిన్యూ కళ్యాణ మండపంలో జిల్లా పంచాయితీ ఆధ్వర్యంలో స్వమిత్వ సర్వేపై రెవెన్యూ అధికారులు, మండల సర్వేయర్లు, సచివాలయ సిబ్బందికి నిర్వహించిన మచిలీపట్నం డివిజన్ స్థాయి శిక్షణా తరగతుల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో బ్రిటిష్ పరిపాలన కాలంలో సాగు చేసే వ్యవసాయ భూములకు తప్ప, ప్రజలు నివాసముండే గ్రామ కంఠాలు లేదా ఆబాది భూములకు సర్వేలు నిర్వహించలేదని, మిగతా 2లో...



(మొదటిపేజీ తరువాయి)

## సమైక్యాంధ్ర ఉద్యమానికి అండగా నిలిచిన వ్యక్తి హరికృష్ణ

వస్త్రాన్న ఇంగ్లీష్ నానుడికి భిన్నంగా ఎన్టీ రామారావు వల్ల కుగ్రామమైన నిమ్మకూరు గ్రామానికి పేరు ప్రఖ్యాతులు వచ్చాయన్నారు. అన్న నందమూరి తారకరామారావు పేరును, రాజసాన్ని నిలబెట్టేలా తన తనయుడు హరికృష్ణ ఎంతో ప్రజసేవ చేశారన్నారు. రాజ్యసభ పదవిని త్యాగం చేసి సమైక్యాంధ్ర ఉద్యమానికి అండగా నిలిచిన వ్యక్తి హరికృష్ణ అని గుర్తు చేశారు. సమైక్య ఉద్యమం సమయంలో రాష్ట్రంలో ఎంతోమంది ప్రజా ప్రతినిధులు రాజీనామాలు చేసినప్పటికీ సమైక్య రాష్ట్రం కోసం పదవికీ రాజీనామా చేసిన ఏకైక నాయకుడు హరికృష్ణ అని పేర్కొన్నారు. టీడీపీ పార్టీ స్థాపించిన సమయంలో తండ్రి ఎన్టీఆర్ రాష్ట్ర పర్యటనలో వాహనాన్ని నడిపిన హరికృష్ణ నమ్మిన సిద్ధాంతం కోసం చివరి వరకు పనిచేశారని చెప్పారు. హరికృష్ణతో తనకు గల అనుబంధాన్ని ఈ సందర్భంగా యార్లగడ్డ గుర్తు చేసుకున్నారు. టీడీపీ స్థాపించిన తరువాత ఇప్పటి వరకు ఏ ఎన్నికల్లోను గన్నవరం నియోజకవర్గంలోని మానికొండ గ్రామంలో టీడీపీ కీ మెజార్టీ రాలేదని అసెంబ్లీ ఎన్నికల సమయంలో నందమూరి రామకృష్ణ ఆ గ్రామంలో ప్రచారం చేయటంతో తొలిసారి మానికొండలో టీడీపీ అధిక్యత సాధించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మంత్రి కొల్లు రవీంద్ర, నందమూరి సుహాసిని, నందమూరి రామకృష్ణ, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ, గుడివాడ ఎమ్మెల్యేలు వర్ల కుమార్ రాజా,వెనిగండ్ల రాము, రావి వెంకటేశ్వరరావు, గొట్టిపాటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## స్వమిత్వతో గ్రామాల్లో భూ సమస్యలకు పరిష్కారం

అయితే ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో గ్రామ కంఠాలకు స్వామిత్వ(సర్వే ఆఫ్ విలేజ్ ఆబాది అండ్ మ్యాపింగ్ విత్ ఇంప్రూవ్డ్ టెక్నాలజీ ఇన్ విలేజ్ ఏరియాస్) పేరుతో సర్వే నిర్వహించటం జరుగుతుందన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి స్వమిత్వ సర్వే చేపడుతున్నామని, గ్రామ కంఠాల్లో ఇళ్ళు, ఖాళీ స్థలాలకు సరిహద్దులు నిర్ణయించి, ప్రజలకు యాజమాన్య హక్కులు కల్పించడం స్వమిత్వ పథకం ముఖ్య ఉద్దేశం అన్నారు.స్వమిత్వ సర్వే ద్వారా రెవిన్యూ సిబ్బంది తయారు చేసే రికార్డు శాశ్వతమైనదని, భవిష్యత్తు కాలంలో ఎలాంటి భూవివాదాలకు తావుండదని అన్నారు. ఇలాంటి బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించే క్రమంలో ఎలాంటి తప్పులు చేయకుండా జాగ్రత్తగా సర్వేను పూర్తి చేయాలని, అందుకు ఈ శిక్షణ తరగతుల ద్వారా సర్వే ప్రక్రియపై పూర్తిస్థాయిలో అవగాహన పొందాలని సూచించారు. సర్వే పురోగతిపై వారంలో కనీసంగా రెండుసార్లు క్షేత్రస్థాయి సిబ్బందితో తప్పనిసరిగా సమావేశాలు నిర్వహించాలని ఎంపీడీవోలకు కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో కన్నమనాయుడు, జిల్లా పంచాయతీ అధికారిణి జె అరుణ, ఎంపీడీవోలు, డి ఎల్ డి వో లు, డి ఎల్ పి ఓ లు, మండల సర్వేయర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాడ వాడలా డిప్యూటీ సీఎం పవన్ జన్మదిన వేడుకలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** సినీ రంగంలో పవర్ స్టార్ గా వెలుగొందుతూ రాజకీయ రంగ ప్రవేశం చేసి 100% స్ట్రైక్ రేట్ తో విజయం సాధించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను వాడవాడలా అభిమానులు జరుపుకున్నారు. మంగళవారం స్థానిక స్టేట్ బ్యాంక్ రోడ్డులో ఆది మహేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలకు జనసేన ఎమ్మెల్యే బుద్ద ప్రసాద్ తనయుడు వెంకట్రామ్ విచ్చేసి కేక్ కట్ చేశారు. మాజీ ఉప సర్పంచ్ అడపా శ్రీను ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకల్లో మండలి వెంకట్రామ్ ను అడపా శ్రీను సత్కరించారు. మండలంలో పవన్ అభిమానులు ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాలలో మండల వెంకట్రామ్ పాల్గొని కేక్ కట్ చేసారు. పులిగడ్డలో పవన్ జన్మదిన వేడుకల్లో భాగంగా పేదలకు వస్త్రదానం చేశారు. కార్యక్రమాలలో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు. జనసేన పార్టీ సీనియర్ నాయకులు మత్తి వెంకటేశ్వరరావు, బచ్చు వెంకట్నాథ్ ప్రసాద్, రాయపూడి వేణుగోపాలరావు రఘునాథ్ అన్నపురెడ్డి రామదాసు నారే పాలెం శివరామకృష్ణ పెద్ద సంఖ్యలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## విక్కుర్తి కార్యాలయంలో ఘనంగా పవన్ జన్మదిన వేడుకలు.

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ప్రముఖ పారిశ్రామికవేత్త, విక్కుర్తి వీర రాఘవయ్య ఫౌండేషన్ చైర్మన్ విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. విక్కుర్తి శ్రీనివాస్ సూచనల మేరకు అవనిగడ్డలోని కార్యాలయంలో విక్కుర్తి రాంబాబు ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కేకును, విక్కుర్తి రాఘవ నాయుడు కట్ చేసి పుట్టినరోజు వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమంలోన్యాయవాది విక్కుర్తి రామకృష్ణ,పులిగడ్డ చంద్ర, బర్మా శ్రీనివాసరావు, రేపల్లె ముసలయ్య, బర్మా బుజ్జి,భూపతి నాంచారయ్య, బొప్పన రమణ, భూపతి సాంబశివరావు, బొప్పన తాతయ్య, రేపల్లె ఈశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి ఇమేజ్‌ను పెంచేలా విజయవాడ ఉత్సవ్

(మొదటిపేజీ తరువాయి)

వీసీ హాల్‌లో విజయవాడ ఉత్సవ్‌పై జరిగిన సమావేశంలో మంత్రి సత్యకుమార్ యాదవ్, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కె.పట్టాభిరామ్, కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, సీపీ ఎస్‌వీ రాజశేఖరబాబు, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం.. వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ విజయవాడ నగర ఆధ్యాత్మిక, సాంస్కృతిక, పర్యాటక సౌరభాలను రాష్ట్రం, జాతీయ స్థాయిలో వెదజల్లేలా విజయవాడ ఉత్సవ్‌ను నిర్వహిద్దామని పేర్కొన్నారు. ఈ ఉత్సవాల ద్వారా సాంస్కృతిక సంప్రదాయాల వారసత్వ సంపదను భావితరాలకు అందించేందుకు వీలుంటుందన్నారు. ప్రణాళిక పటిష్టంగా ఉంటే కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లొచ్చని.. అందుకే సమష్టి కృషితో సన్నద్ధత దిశగా కదులుదామన్నారు. నగరంలో తొలిసారిగా భారీఎత్తున కార్యక్రమాలు నిర్వహించనున్న నేపథ్యంలో అన్ని విధాలా అంచనాలను సిద్ధం చేసుకొని అవసరాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందన్నారు. దసరా ఉత్సవాలకు పెద్దఎత్తున రాష్ట్రంతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్దఎత్తున భక్తులు రానున్నారని.. ఇదే సమయంలో విజయవాడ ఉత్సవ్‌ను నిర్వహించనున్న నేపథ్యంలో ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయ మార్గాలను గుర్తించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ మైసూరు ఉత్సవాల తరహాలో విజయవాడలో విజయవాడ ఉత్సవ్ జరగనుందని.. దసరా ఉత్సవాలతో పాటు భక్తులకు ఈ ఆధ్యాత్మిక పర్యటన మధురానుభూతులు మిగిల్చేలా పర్యాటకానికి కూడా కొత్త ఊపు తెచ్చేలా ఉత్సవ్ ఉంటుందన్నారు. ఉత్సవాల విజయవంతానికి సమన్వయ కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. తుమ్మలపల్లి కళాక్షేత్రం, పున్నమిఘాట్, గొల్లపూడి ఎగ్జిబిషన్ వేదిక తదితరాల్లో పటిష్ట ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందన్నారు. హోల్డింగ్ ప్రాంతాల ఏర్పాటు, పటిష్ట భద్రత, నగర సుందరీకరణ, తాగునీరు, పారిశుద్ధ్యం, సీసీ కెమెరాలు, డ్రోన్లతో నిఘా, ఫుడ్ కోర్టుల ఏర్పాటు, హెలీ టూరిజం, వాటర్ స్పోర్ట్స్, సంప్రదాయ కళా ప్రదర్శనలు తదితరాలపై సమావేశంలో చర్చించి చేయాల్సిన ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్స్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్స్ వర్కర్స్ అడ్వయిజరీ కమిటీ ఛైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థాన ఈవో శీనా నాయక్, డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణతా అభియాన్ సారథులకు ఘన సత్కారం

(మొదటిపేజీ తరువాయి)

సాధించడంతో నీతి ఆ యోగ్ బంగారు పతకాలను ప్రకటించింది. ఈ పతకాలతో పాటు ప్రశంసా పత్రాలను ఈ విజయంలో భాగస్వాములైన అధికారులు, సిబ్బందికి ప్రదానం చేసే సంపూర్ణతా అభియాన్ సమ్మాన్ సమారోహ్ కార్యక్రమం మంగళవారం విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరిగింది. ఇన్‌ఛార్జ్‌మంత్రి సత్యకుమార్ యాదవ్.. 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తదితరులతో కలిసి ప్రగతిలో భాగస్వాములైన అధికారులు, సిబ్బందికి బంగారు పతకాలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ముఖ్య అతిథులు కలెక్టర్ లక్ష్మీశను ప్రత్యేకంగా సత్కరించి, అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలు ఏర్పాటుచేసిన స్టాళ్లను సందర్శించారు. ఆకాంక్ష హాత్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్.. సబ్‌కా ప్రయాస్ మంత్రంతో గౌరవ ప్రధానమంత్రి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషిచేస్తున్నారని, దీని ఫలితమే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలబడిందని పేర్కొన్నారు. అన్ని జిల్లాలు, మండలాలకు పథకాలు అందుతున్నప్పుడు కొన్ని ప్రాంతాలు ఇంకా ఎందుకు వెనకబడుతున్నాయి.. ఆ వెనకబాటుతనాన్ని సరిదిద్ది అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో కేంద్రం ఆకాంక్షిత జిల్లాలు, బ్లాకులను ప్రకటించడం జరిగిందన్నారు. సంతులిత, సమ్మిళిత అభివృద్ధి లక్ష్యంగా ప్రకటించిన ఈ కార్యక్రమంలో గర్భిణీల రిజిస్ట్రేషన్ – వైద్య సేవలు, హైపర్ టెన్షన్ స్క్రీనింగ్, డయాబెటిస్ స్క్రీనింగ్, గర్భిణీలకు పోషకాహారం, భూసార పరీక్ష కార్డుల జారీ, స్వయం సహాయక సంఘాల రివాల్వింగ్ ఫండ్ సూచికల్లో రెండు మండలాలు 100 శాతం ఫలితాలు సాధించడానికి సమర్థవంతమైన నేతృత్వం, అధికారుల మధ్య సమన్వయం, నిబద్ధత కారణమని, బంగారు పతకాలు అందుకుంటున్న ప్రతిఒక్కరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నేతృత్వంలోని ప్రభుత్వ కృషి తోడవడంతో మంచి ఫలితాలు సాధిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాలను అత్యున్నత శిఖరాలపై నిలబెట్టిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుదని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ.. ఎన్‌టీఆర్ జిల్లా ఎంతో చైతన్యవంతమైన జిల్లా అని.. ఇక్కడి అధికారులు సవాళ్లను ఎదుర్కొంటూ సమన్వయంతో ఎన్నో కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించి జిల్లాకు గుర్తింపు తీసుకొస్తున్నారన్నారు. జిల్లాలోని రెండు మండలాలకు నీతి ఆయోగ్ బంగారు పతకాలు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. వికసిత్ భారత్ ఏ 2047 దిశగా చేస్తున్న కృషిలో ప్రారంభించిన ఆకాంక్షిత జిల్లాలు, ఆకాంక్షిత బ్లాకుల కార్యక్రమాలు విజయవంతమవుతున్నాయన్నారు. స్వదేశీ వస్తువులను ప్రోత్సహిద్దామని.. మహిళలు తయారు చేస్తున్న డ్వాక్రా ఉత్పత్తులకు మార్కెట్ సదుపాయం కల్పించేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. ప్రతి మండలంలోనూ కామన్ ఫెసిలిటీ సెంటర్ (సీఎఫ్‌సీ) ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని ఎంపీ శివనాథ్ తెలిపారు. 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్ మా ట్లాడుతూ.. గౌరవ ప్రధాని నరేంద్ర మోదీగారి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆకాంక్షిత జిల్లాలు, ఆకాంక్షిత బ్లాకుల కార్యక్రమం విజయవంతమైందనడానికి ఎన్‌టీఆర్ జిల్లా సాధించిన ఫలితాలే నిదర్శనమని పేర్కొన్నారు. గౌరవ ప్రధాని, గౌరవ ముఖ్యమంత్రి ఆకాంక్షల మేరకు ఆకాంక్షిత బ్లాకులు అభివృద్ధి సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ విజయంలో భాగస్వాములైన ప్రతిఒక్కరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. అన్ని పథకాలను సమర్థవంతంగా అమలుచేస్తూ ఆరోగ్యం, విద్య, పోషకాహారం, మౌలిక సదుపాయాలు, వ్యవసాయం.. ఇలా అన్నింటా నమోదవుతున్న ప్రగతిని మదించి, అడ్డంకులను అధిగమించి సుస్థిర అభివృద్ధి సాధించేలా చేయడం ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యమని లంకా దినకర్ పేర్కొన్నారు.

### సమష్టి కృషికి ఫలితం ఈ విజయం : కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. ఆకాంక్షిత బ్లాకుల కార్యక్రమం, ఆరోగ్యం – పోషణ, విద్య, వ్యవసాయం–అనుబంధ రంగాలు, ప్రాథమిక మౌలిక వసతులు, సామాజిక అభివృద్ధిలోని 40 సూచికలు, వాటి వెయిటేజీ తదితరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అన్ని శాఖల సమష్టి కృషితో ముఖ్యంగా వైద్య ఆరోగ్యం, మహిళా, శిశు సంక్షేమం, డీఆర్‌డీఏ అధికారుల కృషి కారణంగా ఈ విజయం సాధించామన్నారు. 2024, జులై 4 నుంచి సెప్టెంబర్ 30 వరకు నిర్వహించిన ప్రత్యేక ప్రచార కార్యక్రమం మంచి ఫలితాలు ఇచ్చినట్లు వివరించారు.

### సత్కారం పొందిన అధికారులు ...

సీపీవో వై.శ్రీలత, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, ఐసీడీఎస్ పీడీ షేక్ రుక్సానా, జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు తదితరులతో పాటు పెనుగంచిప్రోలు, ఇబ్రహీంపట్నం ఎంపీడీవోలు, ఏబీపీ కోఆర్డినేటర్లు జి.మోహన్ సందీప్ (పెనుగంచిప్రోలు), పి.శ్రీనివాస్ (ఇబ్రహీంపట్నం), వివిధ మండలస్థాయి అధికారులు, వైద్య ఆరోగ్యం, వ్యవసాయం, సామాజిక అభివృద్ధి ఫ్రంట్ లైన్ వర్కర్లు తదితరులు సత్కారం అందుకున్నారు. కార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే యార్లగడ్డ.



**గన్నవరం, సెప్టెంబర్ 2, మేజర్ న్యూస్ :** ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పాల్గొన్నారు. విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడు గ్రామంలోని పంచాయితీ కార్యాలయం వద్ద మంగళవారం ఉదయం జనసేన నాయకుల ఆధ్వర్యంలో జరిగిన పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే యార్లగడ్డ కేక్ కోసి జన శ్రేణులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా 50 మంది పారిశుధ్య కార్మికులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల క్రితం రాష్ట్రంలో ఉన్న దుర్భర పరిస్థితులు అరాచక పాలన నుండి రాష్ట్రాన్ని రక్షించేందుకు టీడీపీ, బీజేపితో కలిసి కూటమి ఏర్పాటు చేయటంలో పవన్ కళ్యాణ్ చొరవ అభినందనీయమన్నారు. అక్రమ కేసులతో చంద్రబాబు నాయుడు జైల్లో పెట్టినప్పుడు జైలుకు వెళ్లి చంద్రబాబును పరామర్శించిన పవన్ షరతులు లేకుండా మద్దతు ప్రకటించి రాష్ట్ర ప్రజల మన్ననలను చూరగొన్నారని పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి రాష్ట్ర అభివృద్ధిలో భాగం పంచుకున్నారని పవన్ కళ్యాణ్ ఆశయాలు అనుగుణంగా జన సైనికులు పనిచేయాలని పిలుపునిచ్చారు. గత ఎన్నికల్లో తన విజయం కోసం వివిధ కార్యక్రమంలో బిజీగా ఉన్నప్పటికీ హనుమాన్ జంక్షన్ భారీ బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించారని గుర్తు చేసుకున్నారు. మరో 15 ఏళ్ల పాటు కూటమి ఐక్యమత్యంతో ఉంటుందని ప్రకటించిన పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధి కోసం తహతహలాడుతున్నారని, ఆయన ఆశయాలకు అనుగుణంగా కూటమి నాయకులు, కార్యకర్తలు కలిసిమెలిసి పనిచేసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామని యార్లగడ్డ సూచించారు. జనసేన నియోజకవర్గ సమన్వయకర్త చలమల శెట్టి రమేష్ బాబు మాట్లాడుతూ తమ పార్టీలో కార్యకర్తలకే పెద్దపేట వేస్తూ త్రిశూల వ్యూహాన్ని అనుసరిస్తున్నామన్నారు. పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా ఆనంద్ కుమార్, చిమటా రవి వర్మ, నాభిగాని కొండ, సాంబశివ నాగరాజు, కూనపురెడ్డి నాని, హరి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# అనుభవజ్ఞుల సూచనలతో కెరియర్ నిర్మించుకోండి

**బ్లూమింగ్ డేల్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో గ్లోబల్ యూనివర్సిటీ ఫెయిర్-2025 కార్యక్రమంలో వక్తలు**





**విజయవాడ మేజర్ న్యూస్ :** పదో తరగతి, ఇంటర్మీడియేట్ తరువాత ఏమి చదవాలి, ఏ కోర్సు తీసుకోవాలనే సందిగ్ధంలో విద్యార్థులు, తల్లిదండ్రులు ఉంటారని.. వారిలో సరైన స్పష్టత ఉండదని బ్లూమింగ్ డేల్ ఇంటర్నేషనల్ స్కూల్ అకడమిక్ కో-ఆర్డినేటర్ సుధారాణి లావు తెలిపారు. ఎడ్యుకేషన్ ఫెయిర్, కెరియర్ కౌన్సిలింగ్, కెరియర్ గైడెన్స్ ద్వారా తర్వాత ఏమి చదివితే బాగుంటుందనేది విద్యార్థులకు ఒక స్పష్టత వస్తుందని చెప్పారు. విజయవాడ శివారు ప్రాంతంలోని పెనమలూరు చేపలకుండీ సమీపంలోని బ్లూమింగ్ డేల్ ఇంటెర్నేషనల్ స్కూల్‌లో గ్లోబల్ యూనివర్సిటీ ఫెయిర్-2025ను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఫెయిర్‌ను బ్లూమింగ్ డేల్ ఇంటెర్నేష్నల్ స్కూల్ అకడమిక్ కో ఆర్డినేటర్ సుధారాణి లావు, అడ్మిన్ హెడ్ పద్మలత రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సుధారాణి లావు మాట్లాడుతూ, భారత దేశంతో పాటు విదేశాల్లో ఉన్న ఉత్తమ విశ్వవిద్యాలయాల ప్రతినిధులు ఫెయిర్‌లో పాల్గొన్నారని చెప్పారు. ఇంటర్మీడియట్ తరువాత ఏమి చేయాలి, ఏమి చదవాలి, ఏ రంగంలో అవకాశాలు ఉన్నాయనేది విద్యార్థుల్లో ఒక స్పష్టత ఉండాలన్నారు. కెరియర్ గైడెన్స్, కెరియర్ కౌన్సిలింగ్ ఉంటె విద్యార్థులు ఒక స్పష్టతకు రావడానికి దోహదపడుతుందన్నారు. అన్ని స్కూల్స్ నుంచి పిల్లలు వచ్చారని, వారు ఆయా స్టాల్స్ వద్దకు వెళ్లి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నట్లు తెలిపారు. మొదటిసారి ఇలాంటి ఫెయిర్‌ను స్కూల్‌లో నిర్వహిస్తున్నామని, తల్లిదండ్రులకు కూడా ఒక అవగాహన ఏర్పడుతుందన్నారు. అడ్మిన్ హెడ్ పద్మలత మాట్లాడుతూ, కేవలం కాన్సెప్ట్స్ కాకుండా విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రిన్సిపాల్ హర్‌సిమ్రన్ కౌర్ మాట్లాడుతూ, ఫెయిర్‌లో 55కు పైగా విశ్వవిద్యాలయాల ప్రతినిధులు పాల్గొన్నారని అందులో దేశీయ, విదేశీయ విశ్వవిద్యాలయాలు ఉన్నాయని పేర్కొన్నారు. కేవలం తమ స్కూల్ విద్యార్థులకే కాకుండా ఇతర పాఠశాలల నుండి కూడా విద్యార్థులు సందర్శించే అవకాశాన్ని కల్పించామని తెలిపారు. వివిధ రకాల కోర్సులు, ఉపకారవేతనాలు దేశ, విదేశ విశ్వవిద్యాలయాల్లో ఎక్కడ లభిస్తున్నాయి, అందులో ప్రవేశాలు పొందాలంటే ఎటువంటి నైపుణ్యాలు పొందాలి, ఎటువంటి అర్హతలు ఉండాలి, వీసా సదుపాయం తదితర వివరాలపై విద్యార్థులు, తల్లిదండ్రులు అవగాహన పెంచుకున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ సుభాష్ అట్లూరి, చైర్మన్ అట్లూరి విజయ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తింపు కార్డు ఉంటేనే వీధిలో వ్యాపారం చేసుకునేందుకు అనుమతి



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** గుర్తింపు కార్డు ఉంటేనే వీధి లో వ్యాపారం చేసుకునేందుకు అనుమతని, వీధివిక్రయదారులకు గుర్తింపు కార్డులు, వెండింగ్ సర్టిఫికెట్లు జారీ చేయాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం అధికారులను ఆదేశించారు. వీధివిక్రయదారుల చట్టం 2014 ప్రకారం విజయవాడ నగరంలో వివిధ రకాల వీధి వ్యాపారములు చేస్తున్న వీధి వ్యాపారస్తులందరు గుర్తింపు కార్డు, వెండింగ్ సర్టిఫికెట్లను పొందవలెనని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. విజయవాడ పట్టణంలోని మెప్మా రిసోర్స్ పర్సన్స్, వార్డు సంక్షేమ అభివృద్ధి కార్యదర్శిల ద్వారా సర్వేలో పాల్గొన్న ప్రతి వీధివిక్రయదారులు గుర్తింపు కార్డు వెండింగ్ సర్టిఫికెట్ పొందుటకు 200 రూపాయలు చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. ఈ రుసుము కమిషనర్ విఎంసి టౌన్ వెండింగ్ కమిటీ పేరుతో ఉన్న ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ విజయవాడ బ్రాంచ్ ఖాతా నెంబర్. 01010100 0025000, ఐఎఫ్ఎస్‌సి కోడ్ : IOBA0000101 నకు జమచేసి చెల్లించి తగు రసీదు / చలానా / కౌంటర్ ఫాయిల్ లను, యుపిఐ ద్వారా పేమెంట్ చేయువారు ఫోన్ స్క్రీన్ షాట్ ప్రింట్ కాపీ లను యు.సి.డి విభాగములో, వి.యం.సి కార్యాలయములో సమర్పించవలెనని కమిషనర్ అన్నారు. గుర్తింపు కార్డు ఉంటేనే వీధిలో వ్యాపారం చేయగలరని, లేనిచో వీధి లో వ్యాపారం చేసుకునేందుకు అనుమతి ఉండదని, వీధి వ్యాపారస్తుల సర్వేలో పాల్గొని గుర్తింపు కార్డు కోసం రూ.200 రుసుము విజయవాడ నగరపాలక సంస్థ వారికీ చెల్లించవలెనని కమిషనర్ అన్నారు.



## పామర్రులో ఘనంగా వైయస్ వర్ధంతి వేడుకలు

**పలుచోట్ల వేడుకలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కైలే**



**పామర్రు మేజర్ న్యూస్ :** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16 వర్ధంతిని సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, పామర్రు మాజీ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా పామర్రు పార్టీ కార్యాలయంలో వైఎస్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన కైలే అనిల్ కుమార్ అక్కడి నుండి నాయకులు, కార్యకర్తలతో కలిసి మోటార్ సైకిల్ ర్యాలీగా పామర్రు లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం తోటవల్లూరు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని వైయస్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే పమిడిముక్కల మండలం కపిలేశ్వరపురం, వీరంకిలాకు సెంటర్ లలో గల వైయస్ విగ్రహాలకు కైలే అనిల్ కుమార్ పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మొవ్వ మండలంలోని కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన చివరగా మండల కేంద్రమైన పెదపారుపూడిలో కూడా వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాలలో ఆయా మండలాల లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో వైయస్ అభిమానులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుని దర్శించుకున్న వీరపనేని శివరాం



**తోట్లవల్లూరు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పెనమకూరు గ్రామంలో వినాయకుని నవరాత్రుల సందర్భంగా ఏర్పాటుచేసిన విఘ్నేశ్వరుని మండపంలో గణేశుని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరపనేని శివరామ్ ప్రసాద్ మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన వినాయకునికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివరాం ప్రసాద్‌తో పాటు తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గరికపర్రులో ఘనంగా హరికృష్ణ జయంతి వేడుకలు



**తోట్లవల్లూరు మేజర్ న్యూస్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి నందమూరి హరికృష్ణ జయంతి వేడుకలను మండల పరిధిలోని గరికపర్రు గ్రామంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నందమూరి హరికృష్ణ సోదరుడు నందమూరి రామకృష్ణ, హరికృష్ణ కుమార్తె సుహాసిని పాల్గొని హరికృష్ణ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరపనేని శివరామ్ ప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి వీరంకి పరశురామ్, గ్రామ సర్పంచ్ వీరంకి రమాదేవి, వరహాలరావు, స్థానిక ఎంపీటీసీ సభ్యులు ఎన్. వి.అప్పారావు, పిఎసిఎస్ అధ్యక్షులు గూడపాటి గిరిబాబు, సూరపనేని హనుమంతరావు తదితరులతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రోజువారీ పోషణను బాదం మెరుగుపరుస్తుంది



**విజయవాడ మేజర్ న్యూస్ :** మంచి ఆరోగ్యానికి సమతుల్య ఆహారం చాలా ముఖ్యం. ఈ సంవత్సరం పోషకాహార మాస ఇతివృత్తమైన 'ఆహారం మనల్ని కలుపుతుంది' బంధాలను నిర్మించడంలో ఆహారం పాత్రను నొక్కి చెబుతుంది. బాదం, పండ్లు, తృణధాన్యాలు వంటి పోషకాలు నిండిన ఆహారాలతో రోజును ప్రారంభించడం శక్తి, శ్రేయస్సులను పెంపొందిస్తుంది. జింక్, మెగ్నీషియం, ఐరన్, విటమిన్ ఇతో సహా 15 ముఖ్యమైన పోషకాలతో సుసంపన్నమైన కాలిఫోర్నియా బాదం, ఉదయం వేళ శక్తిని నింపడానికి, మొత్తం ఆరోగ్యానికి మద్దతు ఇవ్వడానికి ఒక సులభమైన మార్గం. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్-నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్న్యూట్రిషన్ కూడా భారతీయుల కోసం ఆహార మార్గదర్శకాలను విడుదల చేసింది. ఇది మంచి ఆరోగ్యం కోసం ప్రతిరోజూ తినవలసిన నట్స్‌లో బాదంను ఒకటిగా గుర్తించింది. ప్రతిరోజూ బాదం తినడం బరువు నియంత్రణ, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడవచ్చు.

## సామ్‌సంగ్ నుంచి గెలాక్సీ ఎ17 5జీ విడుదల




**విజయవాడ మేజర్ న్యూస్ :** భారత దేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, తమ అత్యంత సరసమైన గెలాక్సీ ఏ సిరీస్ ఏఐ స్మార్ట్‌ఫోన్ గెలాక్సీ ఎ17 5జీని విడుదల చేసినట్లు వెల్లడించింది. కేవలం 7.5 ఎంఎం మందం వద్ద, గెలాక్సీ ఎ17 5జీ దాని విభాగంలో అత్యంత సన్నని స్మార్ట్‌ఫోన్ గా నిలిచింది. దీని బరువు కేవలం 192 గ్రాములు, తద్వారా ఈ పరికరాన్ని పట్టుకోవడం, ఉపయోగించడం అత్యంత సులభం. దాని ముందు తరం, భారతదేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న సామ్‌సంగ్ స్మార్ట్‌ఫోన్‌లలో ఒకటైన గెలాక్సీ ఎ16 5జీ విజయంపై ఆధారపడి గెలాక్సీ ఎ17 5జీ నిర్మించబడింది. నీలం, బూడిద, నలుపు రంగుల్లో లభించే గెలాక్సీ ఎ17 5జీ రిటైల్ స్టోర్లు, సామ్‌సంగ్ ఎక్స్‌క్లూజివ్ స్టోర్లు, సామ్‌సంగ్ డాట్ కామ్, ఇతర ఆన్‌లైన్ ప్లేయర్‌లలో అందుబాటులో ఉంటుంది.

## కోడూరు ప్రధాన సెంటర్లో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతికి ఘన నివాళులు



**కోడూరు మేజర్ న్యూస్:** డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి ని పురస్కరించుకుని కోడూరు మండల ప్రధాన సెంటర్లో మహానేతకు ఘన నివాళులర్పించారు. జలయజ్ఞం పేరుతో బిడుభూములను సస్యశ్యామలం చేసి ఆరోగ్యశ్రీ ఉచిత విద్యుత్ పథకాలతో దేశానికె ఆదర్శంగా నిలిచి రెండవ హరిత విప్లవాన్ని కలగని అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా పాలన సాగించిన మన అపర భగీరథుడు, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16 వ వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ కోడూరు మండల వైయస్ వైఎస్ఆర్సిపి నాయకులు. జడ్పిటిసి సభ్యులు యాదవ రెడ్డి వెంకట సత్యనారాయణ, మండల పార్టీ కన్వీనర్ పరిసే మాధవరావు, పెన్నా ప్రసాద్, బడే యమ గంగాధర్, విశ్వనాధుని సత్యనారాయణ, కోట పద్మావతి వరప్రసాద్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పార్టీ కార్యాలయంలో రమేష్ జన్మదిన వేడుకలు



**పామర్రు మేజర్ న్యూస్:** పామర్రు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయ మేనేజర్, మచిలీపట్నం పార్లమెంటరీ పార్టీ కార్యనిర్వాహక ంకార్యదర్శి చాట్ల రమేష్ పుట్టినరోజు వేడుకలను వైభవంగా నిర్వహించారు. పామర్రు పార్టీ కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా రమేష్ తో కేక్ కట్ చేయించి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు అందించారు. పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలోపాల్గొని రమేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## బాధితునికి కృత్రిమ కాలు అందజేత



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** బందరు మండలం గరాల దిబ్బ గ్రామంలో నివసించే అంద్రాజు ఏసుబాబు వెల్డింగ్ పని చేస్తుండగా జరిగిన విద్యుత్ ఘాతంలో తీవ్రంగా గాయపడ్డాడు. ఆ ప్రమాదంలో అతనికి కుడి చేయి, కుడికాలు తొలగించబడ్డాయి. ఇంటి యజమాని మంచం పట్టడంతో భార్య, ఇద్దరు పిల్లలు దిక్కుతోచని పరిస్థితుల్లో ఇల్లు గడవడానికి కూడా ఇబ్బందులు పడుతుండడం చూసిన గ్రామ సర్పంచ్ నాని ఈ సమస్యను ప్రముఖ స్వచ్ఛంద సంస్థ మైత్రి ఫౌండేషన్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఫౌండేషన్ బృందం సోషల్ మీడియా ద్వారా విరాళాలు సేకరణ కార్యక్రమం మొదలుపెట్టారు. ఈ సందర్భంగా ప్రముఖ దాత, ఎన్ ఆర్ ఐ చలమలశెట్టి బాలాజీ కృత్రిమ కాలు నిమిత్తం 90000 సాయం చేయగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఈరోజు జనసేన పార్టీ ఆఫీసులో బండి రామకృష్ణ చేతుల మీదగా బాధితునికి కృత్రిమ కాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బండి రామకృష్ణ బాధితుని పరిస్థితి చూసి చలించిపోయి అతని కృత్రిమ చేయికి అవసరమైన డబ్బులు కోసం తాను కూడా 50వేల రూపాయలు విరాళం అందించినట్టు ప్రకటించారు. అంతేకాకుండా మైత్రి ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలు ద్వారా ఎంతోమంది జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు బాసా వాసు, వెంకట్రావు, మాదివాడ రాము, పినిశెట్టి ఛాయాదేవి, మోకా చిరంజీవి, కుమారి తదితరులు 70 వేల రూపాయలు విరాళంగా అందజేశారు.

## మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మంగళవారం జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ అభిమానులు మచిలీపట్నం అరుణ బ్లడ్ బ్యాంక్‌లో రక్తదానం చేసినారు. మచిలీపట్నం రాజుపేటకు చెందిన పవన్ కళ్యాణ్ అభిమానులు కే, సంతోష్ ఫ్రెండ్ సర్కిల్ స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైత్రి ఫౌండేషన్ అధ్యక్షులు కేసాని వేణు కుమార్, ఉపాధ్యక్షులు రిలాక్స్ టి ప్రసాద్, కోశాధికారి వై వి ఎస్ కనకరాజు, ఫుడ్ కమిటీ చైర్మన్ అనిల్ పాల్గొన్నారు.

## తెలంగాణ మంత్రికి స్వాగతం పలికిన మండలి బుద్ధప్రసాద్, ఓ ఎస్ డి ప్రకాష్, ఆర్డిఓ స్వాతి,







**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** అవనిగడ్డ నియోజకవర్గం చల్లపల్లి మండలంలో జరిగే ఓ ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనేందుకు హెలికాప్టర్లో మంగళవారం మధ్యాహ్నం మచిలీపట్నం నగరంలోని జాతీయ కళాశాలలో ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ వద్దకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర జలవనరులు, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ఘన స్వాగతం లభించింది. అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్, రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి ఓ ఎస్ డి ప్రకాష్, మచిలీపట్నం ఆర్డిఓ స్వాతి, తహసిల్దార్ మధుసూదన్ రావు, మాజీ ఎంపీపీ లక్ష్మీపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు యార్లగడ్డ సోమశేఖర ప్రసాద్, లక్ష్మీపురం నీటి సంఘం అధ్యక్షులు గొర్రెపర్తి సుబ్బారావు, స్థానిక నాయకులు బోలెం సాయిబాబు తదితర అధికారులు అనధికారులు మర్యాదపూర్వక పుష్పగుచ్చాలు, శాలువలతో మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు.

## స్నేహితుని తల్లి ప్రథమ వర్ధంతికి తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమారెడ్డి రామానగరం రాక





ఉత్తమ్కుమార్రెడ్డికి స్వాగతం పలికిన ఎమ్మెల్యే మండలి

**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** స్నేహితుని తల్లి ప్రథమ వర్ధంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్శాఖ మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి మంగళవారం చల్లపల్లి మండలం లక్ష్మీపురం పంచాయతీ పరిధిలోని రామానగరం గ్రామానికి వచ్చారు. ఉత్తమ్కుమార్రెడ్డి స్నేహితుడు, ఎన్నారై కంఠంనేని వెం కట రంగయ్యబాబు మాతృమూర్తి, ప్రముకులు స్వర్గీయ కంఠంనేని బాబూరాజేంద్రప్రసాద్(బాబూరావు) సతీమణి బసవ భారతీదేవి ప్రథమ వర్ధంతి రామానగరంలో జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ నుంచి వచ్చిన మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి స్నేహితుని కుటుంబ సభ్యులను కలుసుకున్నారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తో కలిసి బసవ భారతీదేవి చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. రంగయ్యబాబు, వారి సోదరి యార్లగడ్డ శారదాదేవి ఆయుష్ హాస్పటల్స్ ఎండి డాక్టర్ యార్లగడ్డ రమేష్బాబు దంపతులు, మాజీ ఎంపీపీ యార్లగడ్డ సోమశేఖరప్రసాద్(లంకబాబు) లతో ఆత్మీయంగా గడిపి కుటుంబ విషయాలు మాట్లాడుకున్నారు. నియోజకవర్గానికి వచ్చిన తెలంగాణ మంత్రికి అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్, మాజీ ఎంపీపీ యార్లగడ్డ లంకబాబులు ఘనస్వాగతం పలికారు. మచిలీపట్నం నేషనల్ కళాశాలకు వెళ్లి హెలిప్యాడ్ వద్ద స్వాగతం పలికి అక్కడి నుంచీ రామానగరం తీసుకువచ్చారు. రామానగరం వచ్చిన మం త్రికి ఆయుష్ హాస్పటల్స్ ఎండి డాక్టర్ యార్లగడ్డ రమేష్బాబు, స్థానిక ప్రముకులు సాదర స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో యువనాయకులు మండలి వెంకట్రామ్, ఎన్నారై యార్లగడ్డ అరవింద్, ప్రమకులు డాక్టర్ కంఠంనేని సాయిశ్రీనివాస్, ఎంవిజి.రావు, యార్లగడ్డ దుర్గాప్రసాద్, యార్లగడ్డ హేమాం జనేయప్రసాద్, గొరిపర్తి సుబ్బారావు, తుమ్మల శ్రీను, తహసీల్దార్ డి.వనజాక్షి, ఆర్ఐ ఘంటసాల కృ ష్ణమోహన్, ఎస్ఐ పిఎస్వి. సుబ్రహ్మణ్యం, లైజనింగ్ అధికారి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** ఘంటసాల మండల పరిధిలోని శ్రీకాకుళం గ్రామంలో జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్జన్మదిన వేడుకలు టీడీపీ, జనసేన పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత శ్రీకాకుళేశ్వరస్వామి వారి దేవస్థానంలో స్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు పవన్ కళ్యాణ్ పేరిట నిర్వహించారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖ-సంతోషలతో ఉండాలని ఆకాంక్షిస్తూ పూజలు నిర్వహించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద జనసేన పార్టీ నాయకులు కొండవీటి నాని జన్మదినం సందర్భంగా టీడీపీ, జనసేన పార్టీ నాయకులు కేక్ కట్ చేయించి, శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర తెలుగు యువత నాయకులు, ఎంపీటీసీ తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అత్తలూరి గోపిచంద్, పాపవినాశనం టీడీపీ నేత కుంపటి చిట్టిబాబు, శ్రీకాకుళం ఉప సర్పంచ్ శీలం శ్రీనివాస్, గ్రామ టీడీపీ అధ్యక్షులు దాసం రామకృష్ణ, పాపవినాశనం టీడీపీ అధ్యక్షులు వీరయ్య చౌదరి, జనసేన పార్టీ నాయకులు మాదాసు వినయ్, పిఎసిఎస్ డైరెక్టర్లు గోపు రాఘవరావు, డొక్కు భీమరాజు, నీటి సంఘం అధ్యక్షులు బోయిన మణి, కూటమి నాయకులు కొండవీటి కోటి, కటారి తాతయ్యా, మత్తి శ్రీను, జీళ్ళ శ్రీనివాస్, పావులూరి పసి, పువ్వాడ సాంబశివరావు, యార్లగడ్డ బుజ్జీ, ఘంటసాల గణేష్, తమ్మన సోములు, కొడాలి సాంబశివరావు, రాచురి చిన్నోడు, అరేపల్లి డాంగే కుమార్, తమ్మాన ప్రసాద్, పువ్వాడ రవి, స్వామి, నాగేశ్వరరావు తదితరులు శ్రీకాకుళం, శీలంవారి పాలెం, సూరపనేనివారి పాలెం, వీరమాచినేనివారి పాలెం, పాపవినాశనం, తెలుగురావు పాలెం గ్రామాల నుంచి కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణలో మీకు ఎటువంటి ఇబ్బందులు ఉన్నా నాకు చెప్పండి








**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** పారిశుద్ధ్య నిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు ఉన్న తమకు తెలుపవలెనని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్. యం. అన్నారు. మంగళవారం ఉదయం తన పర్యటనలో భాగంగా మొగల్రాజపురం, జమ్మి చెట్టు సెంటర్, పిన్నమనేని పాలి క్లినిక్ రోడ్, నిర్మల కాన్వెంట్ రోడ్, ఆటోనగర్ రోడ్ ప్రాంతాలని పర్యటించి పారిశుధ్య నిర్వహణ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడుతూ ప్రతిరోజు ఇంటి వద్దని వ్యర్ధల సేకరణ చేస్తున్నారా, ప్రజలు వ్యర్ధాలను ఇంటి వద్దనే విభజిస్తున్నారా, వారికి తడి చెత్త, పొడి చెత్త, హానికారక వ్యర్ధాలను వేరుచేసి ఇమ్మని అవగాహన కల్పిస్తున్నారా, వీధిలో పడేస్తున్న వ్యర్ధాలను ఎప్పటికప్పుడు తొలగిస్తున్నారా, ప్రతిరోజు సైడ్ కాలువలను, రహదారులను, శుభ్రపరుస్తున్నారా వంటి అంశాలను అడిగారు. ప్రతిరోజు తాము వ్యర్ధాలను సేకరిస్తున్నామని, పేరుకుపోయిన వ్యర్ధాలను వాహనాలు అందుబాటులో ఉంటేనే తీయగలుగుతున్నామని అన్నారు. వాహనాలను ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేటట్టు చూసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులు, ప్రజా ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని, కమిషనర్ అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణకి వారికి సరిపడ పనిముట్లు ఉన్నాయా, తోపుడుబండ్లు సరైన సంఖ్యలో ఉన్నాయా, చెత్త బుట్టలు సరిపోతున్నాయా, మెరుగైన పారిశుధ్య నిర్వహణ కోసం ఇంకా ఏమైనా అవసరమైనచో తమకు నేరుగా తెలుపవచ్చని పారిశుధ్య కార్మికులతో అన్నారు. పారిశుధ్య కార్మికులు వారికి పనిముట్లలో ఎటువంటి ఇబ్బంది లేదని ఉన్న ఎప్పటికప్పుడు అవి మరమ్మతులు చేయించి అధికారులు అందజేస్తున్నారని అన్నారు. తదుపరి అక్కడున్న మాన్సూన్ రెస్పాన్స్ టీమ్ తో మాట్లాడి వారిని అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు వర్షపు నీటి నిల్వలను రోడ్డు నుంచి తొలగించాలని కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు.



# 'స్త్రీ శక్తి' మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** కావున ఎన్టీఆర్ జిల్లా, మైలవరం, 'స్త్రీ శక్తి' మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక అని, విజనరీ లీడర్ సీఎం చంద్రబాబు సారధ్యంలోని కూటమి ప్రభుత్వంతోనే మహిళల అభ్యున్నతి సాధ్యమని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. స్త్రీ శక్తి పథకం ఎటువంటి తారతమ్యాలు లేకుండా రాష్ట్రంలోని ప్రతి మహిళను లబ్ధిదారురాలిగా మార్చిందన్నారు.'స్త్రీశక్తి' పథకం అమలు చేయటాన్ని హర్షిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ మైలవరం పట్టణంలో బస్టాండ్ నుంచి ప్రధాన కూడలిలోని ఎన్టీఆర్ విగ్రహం వరకు మంగళవారం నిర్వహించిన భారీ విజయోత్సవ ర్యాలీలో మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ తో పాటు మహిళా సోదరీమణులు పాల్గొన్నారు.అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జోహార్ ఎన్టీఆర్, జై చంద్రబాబు అంటూ నినదించారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్, స్త్రీ శక్తి పథకం బంపర్ హిట్ అంటూ మహిళలు నీరాజనం పలికారు. అనంతరం ఎస్వి కళ్యాణమండపంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ 'స్త్రీ శక్తి' పథకంతో ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించినట్లు వెల్లడించారు. ఈ అమలు కారణంగా ఆర్టీసీ బస్సులలో ప్రయాణించే ప్రతి మహిళకు సగటున నెలకు రూ.1,500 నుంచి రూ.3,000లకు పైగా ప్రయోజనం కలుగుతుందన్నారు. గడచిన 15 రోజుల్లో ఈ పథకం కింద దాదాపు 3 కోట్ల మంది మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణాలు చేశారన్నారు. 74 శాతం బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేసే అవకాశం కల్పించామని, భవిష్యత్తులో ఎలక్ట్రికల్ ఏసీ బస్సుల్లో కూడా ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తామని పేర్కొన్నారు. తల్లికివందనం, దీపం-ఉచిత గ్యాస్, స్త్రీ శక్తి, మహాశక్తి ఇలా ప్రతి పథకంలోనూ మహిళలను ప్రధాన భాగస్వాములు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో కపట నాటకాలు ఆడి, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. దీనివల్ల ఈ ప్రాంతం పూర్తిగా అభివృద్ధిలో వెనకబడిందన్నారు. తద్వారా మన బిడ్డల భవిష్యత్తు అంధకారంలో పడిందన్నారు. గడచిన వైసీపీ పాలనలో ఒక పరిశ్రమ కూడా ఈ ప్రాంతానికి రాలేదన్నారు. మళ్లీ కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతి అభివృద్ధి పట్టాలెక్కిందన్నారు. ఈ ప్రాంతానికి పెట్టుబడులు తీసుకువచ్చేందుకు, పరిశ్రమల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, దీనివల్ల ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో దాదాపు 10.5 లక్షల కోట్ల అప్పును మన నెత్తిన రుద్దిందన్నారు. ప్రతినెలా మన ఏపీకి రూ.1.10 లక్షల కోట్ల ఆదాయం ఉంటే, అదే విధంగా ఖర్చు కూడా ఉందన్నారు. దీనికి అదనంగా గత ప్రభుత్వం చేసిన అప్పుకు కట్టాల్సిన వడ్డీతో పాటు మళ్ళీ సంక్షేమ, అభివృద్ధి పనులకు నిధులు అవసరమన్నారు.ఇన్ని సవాళ్ళను అధికమిస్తూ ప్రతినెలా పింఛన్లు రూ.3,500 కోట్లు, ఉచిత బస్సు ప్రయాణానికి ఏడాదికి రూ.2000 కోట్లు, తల్లికి వందనంకు రూ.10 వేల కోట్లు, ఇంకా అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తదితర పథకాలకు కోట్లాది రూపాయలను సమీకరించి ఖర్చు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అన్నదాత సుఖీభవ పథకం అమలుకు హర్షిస్తూ ఏర్పాటుచేసిన గొల్లపూడిలో ట్రాక్టర్ ర్యాలీ విజయవంతమైందని, అదేవిధంగా స్త్రీశక్తి పథకం అమలుకు కృతజ్ఞతలు చెబుతూ కూడా ఇక్కడికి విచ్చేసిన సోదరీమణులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ఇదే రోజున 54వ జన్మదినోత్సవాన్ని జరుపుకుంటున్న ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన సేవలను, దాతృత్వాన్ని కొనియాడారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీలకు రూ.1లక్ష చొప్పున 6 కోట్ల రూపాయలను ఆయన గతంలో ఇచ్చారని పేర్కొన్నారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా ఇందిరా ప్రియదర్శిని



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జి కొండూరు గ్రామానికి చెందిన అంకం ఇందిరా ప్రియదర్శిని ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించి ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది తనపై నమ్మకం ఉంచి నాకు ఈ పదవి ఇచ్చినందుకు కష్టపడ్డ ప్రతి ఒక్కరికి ప్రతిఫలం ఉంటుందని సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ మరొకసారి నిరూపించారని ఆమె తెలిపారు విజయవాడ పార్లమెంటు తెలుగు మహిళ కార్యదర్శి గా గత ఐదు సంవత్సరాల జగన్ మోహన్ రెడ్డి పాలనలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడి, మహిళల తరుపున ప్రశ్నించే గొంతుక లాగా మారి వారి సమస్యలపై, జరుగుతున్న దాడులు, అఘాయిత్యాలపై పోరాటం చేసి, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే జరిగే అభివృద్ధి, సంక్షేమం గురించి వివరించి 2024 ఎన్నికల్లో మైలవరం నియోజకవర్గం, విజయవాడ పార్లమెంటు లో విజయం కొరకు నా వంతు కృషి చేశాను, దానిని గుర్తించి పార్టీ అధికారంలోకి రాగానే నాకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇరిగేషన్ డెవెలప్మెంటల్ కార్పొరేషన్ డైరెక్టర్ గా అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, యువ నాయకులు నారా లోకేష్ కి, ఈ పదవి రావడానికి ఎంతో కృషి చేసి, వెన్నంటి ఉండి నన్ను ప్రోత్సహించి న మా అన్నయ్య, మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ కి, విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) కి హృదయపూర్వక కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలిపారు

## నిమ్మకూరులో ఘనంగా హరికృష్ణ జయంతి వేడుకలు





**పామర్రు మేజర్ న్యూస్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి నందమూరి హరికృష్ణ 69వ జయంతి వేడుకలను ఆయన స్వగ్రామమైన నిమ్మకూరులో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా అధ్యక్షతన జరిగిన సభలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని నందమూరి తారకరామారావు స్థాపించినప్పటికీ ఆ పార్టీని అభివృద్ధి పరచడంలో హరికృష్ణ పాత్ర మరువలేనిది అన్నారు. పార్టీ స్థాపించిన అనంతరం జరిగిన ప్రచార పర్వంలో చైతన్య రథానికి సారధిగా ఉంటూ ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా ఆయన అడుగుజాడల్లో నడిచిన మహనీయుడు హరికృష్ణ అని పేర్కొన్నారు. ఎటువంటి విపత్తులు ఎదురైనా ధైర్యంగా పోరాడే స్వభావం కలిగిన వ్యక్తి హరికృష్ణ అని, ఆయన అకాల మరణం పార్టీకే కాక తనలాంటి మిత్రులకు ఎంతో తీరనిలోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సభలో ఆర్టీసీ చైర్మన్, కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు, గుడివాడ, గన్నవరం శాసనసభ్యులు వెనిగళ్ళ రాము, యార్లగడ్డ వెంకట్రావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, హైకోర్టు సీనియర్ న్యాయవాది గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్, కృష్ణా జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు దండమూడి చౌదరి, హరికృష్ణ సోదరుడు నందమూరి రామకృష్ణ, హరికృష్ణ కుమార్తె నందమూరి సుహాసిని, పామర్రు మండల పార్టీ అధ్యక్షులు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర తదితరులతోపాటు జిల్లాలోని పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సభ అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా వైద్య శిబిరం, రక్తదాన శిబిరం లను నందమూరి రామకృష్ణ, సుహాసినిలు ప్రారంభించారు. ఈ ఈ శిబిరంలో విజయవాడకు చెందిన కామినేని హాస్పిటల్స్ హెచ్ సి జి అను హాస్పిటల్స్ గుడివాడకు చెందిన లక్ష్మీ స్కిన్ అండ్ హెయిర్ క్లినిక్ వివేక దంత వైద్యశాల లకు చెందిన వైద్యులు వైద్య సిబ్బంది పాల్గొని ఉచితంగా పరిక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో వెయ్యి మందికి పైగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి మందులను కూడా ఉచితంగా పంపిణీ చేశారు. అలాగే గుడివాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా లయన్స్ కంటి ఆసుపత్రికి చెందిన సిబ్బంది ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. వైద్య పరీక్షల అనంతరం సుమారు వందమందికి పైగా కళ్ళజోళ్ళను ఉచితంగా అందజేశారు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన రక్తదాన శిబిరంలో జిల్లాలోని వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై రక్తదానం చేశారు. అలాగే పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. నందమూరి రామకృష్ణ సైతం రక్తదానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు. రక్తదాన శిబిరంలో 205 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. తొలుత గ్రామంలోని స్వర్గీయ నందమూరి తారకరామారావు - బసవతారకం విగ్రహాలకు రామకృష్ణ, సుహాసినిలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే అదే ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హరికృష్ణ చిత్రపటం వద్ద కూడా నాయకులతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు.

## గణనాథుని దర్శించిన ఎమ్మెల్యే వసంత



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మైలవరం పట్టణంలో చవితి పూజలనందుకుంటున్న గణనాథుడిని స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మంగళవారం దర్శించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆ వినాయకుని ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. భక్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్న సంతర్పణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల రామ్మోహన్రావు (గాంధీ), భక్తులు, ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ జన్మదిన వేడుకలు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. జి.కొండూరు, మైలవరం, వెల్వడం గ్రామాల్లో కేకులను కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ప్రజలకు మంచి చేయాలనే దృఢమైన ఆశయంతో జనసేన పార్టీ నెలకొల్పి పవన్ కళ్యాణ్ విస్తృతంగా సేవలు అందిస్తున్నారని కొనియాడారు. ప్రవహించే ఉత్తేజం పవన్ కళ్యాణ్ అని అన్నారు. నేటి యువత పవన్ కళ్యాణ్‌ని ప్రేరణగా తీసుకోవాలన్నారు. పలువురికి వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఎన్డీఏ కూటమి నాయకులు, జన సైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్ :** పేదల పాలిటి పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహానేత ఉమ్మడి తెలుగు రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16 వర్ధంతి సందర్భంగా ఏ కొండూరు మండలం పోలిశెట్టిపాడు గ్రామంలో ఎన్టీఆర్ జిల్లా వైసీపీ జిల్లా సెక్రెటరీ తుమ్మూరు వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు వర్షం రామకృష్ణ, తుమ్మూరు జగన్మోహన్ రెడ్డి, అత్తనూరి వెంకటరెడ్డి, పలగాని కిట్టు,కావూరి వెంకటేశ్వరరావు, మునుగొండ చెన్నయ్య, తుమ్మూరు వీరారెడ్డి,వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**పామర్రు మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర పంచాయతీ శాఖ మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవ వేడుకలను పామర్రులో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ తాడిశెట్టి నరేష్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఆవరణలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పెద్ద సంఖ్యలో యువకులు, పవన్ కళ్యాణ్ అభిమానులు, పార్టీ కార్యకర్తలు పాల్గొని రక్త దానం చేశారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా చేతుల మీదుగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అలాగే పామర్రు లోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో బాలింత స్త్రీలకు బేబీ టూల్ కిట్లు, అక్కడ ఉన్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ (రాము), పార్టీ జిల్లా కార్యదర్శి కాకి ఝాన్సీ, జిల్లా సంయుక్త కార్యదర్శి అంబటి రాజ్యలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షుడు గుంపా గంగాధర్, రాపర్ల, మంటాడ ఎంపీటీసీ సభ్యులు కూనపరెడ్డి సుబ్బారావు, మేరుగ సురేష్, మొవ్వ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సనకా కిరణ్, పార్టీ నాయకులు కాకర్ల నాని, కొప్పరాతి శ్రీకాంత్, మేడిశెట్టి శివనాగు, నియోజకవర్గ పరిధిలోని వీర మహిళలు, జనసైనికులు భారీసంఖ్యలో పాల్గొన్నారు.

## గుడ్లవల్లేరులో ఘనంగా వైఎస్సార్ 16వ వర్ధంతి



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా గుడ్లవల్లేరు గ్రామంలో ఫ్లైఓవర్ పైన గల రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి గుడ్లవల్లేరు మండల వైఎస్సార్సీపీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొడాలి సురేష్, మండల పార్టీ అధ్యక్షులు శాయన రవి, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కోటప్రోలు నాగు, మండల యూత్ అధ్యక్షులు గుదే రవి, జిల్లా కెడిసిసి బ్యాంకు మాజీ డైరెక్టర్ పడమట సుజాత, వైఎస్సార్సీపీ ప్రముఖులు అశోక్, కొడాలి శివ, పామర్తి రామ్మోహన్, నక్కా శీను, దేవరమ్మ, పోస్టల్ రాజు, ధరావత్తు వెంకటేశ్వర నాయక్, రేమల్లె ప్రసాద్, మిరియాల రాజేంద్రప్రసాద్, పెసరమిల్లి నాంచారయ్య, పడమట నాంచారయ్య, మహారెడ్డి మురళి, కొనాల లూథర్, యంగల సుధీర్, దుగ్గి ఏసురాజు తదితర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

**శేరీకల్వపూడిలో..** శేరీకల్వపూడి గ్రామంలో వైఎస్సార్సీపీ నాయకులు వ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

## వైయస్ వర్ధంతి సందర్భంగా వికలాంగులకు పండ్లు పంపిణీ



**పమిడిముక్కల మేజర్ న్యూస్:** పమిడిముక్కల మండలం వీరంకిలాకులోని శిరీష రెహబిలేషన్ సెంటర్‌లో మానసిక వికలాంగులకు మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గొర్కిపూడి బుజ్జి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో పామర్రు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర అధికార ప్రతినిధి కైలే అనిల్ కుమార్ పాల్గొని మానసిక వికలాంగులకు పండ్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు యలమంచిలి గణేష్ బాబు, వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్, మండల కో ఆప్షన్ సభ్యులు మిర్జా దియానత్ అలీ, ఎంపీటీసీ సభ్యుడు గుర్విందపల్లి వంశీ, కొడాలి రాంబాబు, అక్కినేని సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కాగిత రామారావు ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు




**కోడూరు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గొల్లంపాలెం రోడ్ లో ఏపీ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కోడూరు పరిసర ప్రాంతాల్లో వాడ వాడాలా పవన్ కళ్యాణ్ పుట్టినరోజును పురస్కరించుకుని కేకులు కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్, హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాగిత రామారావు, కోడూరు జనసేన పార్టీ అధ్యక్షులు మర్రి గంగయ్య, సీతారత్న సాయిబాబు, కోట రాంబాబు, కోడూరు పిఎసిఎస్ చైర్మన్ పోతబోయిన కరుణ్ కుమార్, ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఉమాసుత యువజన సమితి ఆధ్వర్యంలో అన్నదానం



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జి. కొండూరు గ్రామములో గణపతి నవరాత్రుల సందర్బంగా "ఉమా సుత యువజన సమితి'' ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ అన్నదాన కార్యక్రమాన్ని జి. కొండూరు మండల పరిషత్ అధ్యక్షురాలు వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ ప్రారంభించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న సమితి సభ్యులకు అభినందనలు తెలియజేసారుఈ కార్యక్రమంలో భక్తులు, సమితి సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దిక్సూచి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి



**కంచికచర్ల సెప్టెంబర్ 2 మేజర్ న్యూస్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దిక్సూచిగా పనిచేసిన మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం ఏర్పరచుకున్న ఏకైక నాయకుడు వైఎస్ రాజశేఖరరెడ్డి అని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ అన్నారు.దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ హాజరయ్యారు. స్థానిక నెహ్రూ సెంటర్ లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఎమ్మెల్సీ డాక్టర్ అరుణ్ కుమార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయి అన్నారు. జలయజ్ఞం, ఆరోగ్యశ్రీ,ఫీజు రియంబర్స్మెంట్, ఉచిత విద్యుత్ పై సంతకం, రైతు రుణమాఫీ, మహిళలకు పావలా వడ్డీ లాంటి పథకాలు ప్రవేశపెట్టి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని భారత దేశంలోనే ఆదర్శంగా నిలిచేలా చేశారన్నారు.అదే బాటలో వైఎస్ఆర్ తనయుడు వైయస్సార్ వైయస్ జగన్మోహన్ రెడ్డి కుల మత వర్గ బేధాలు లేకుండా రాజకీయాలకు అతీతంగా అర్హత కల్గిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందజేయడం జరిగిందని గుర్తు చేశారు. ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం అరకొరగా పథకాలు అందిస్తూ ప్రజలను మోసం చేస్తుందని వెయ్యిబట్టారు. సూపర్ సిక్స్ పథకాలన్నీ ఇచ్చానని చెప్పుకుంటూ వాటి అమల్లో ప్రజలను ఏ విధంగా మోసం చేశారో ప్రజలందరికీ అర్థమయ్యేలా వివరించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలను మోసం చేయడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అని ప్రతిసారి తాను అధికారంలోకి రావడానికి ప్రజలను మోసం చేయడం పరిపాటిగా జరుగుతుందని ఎద్దేవా చేశారు. ప్రజలకు నమ్మక ద్రోహం చేసిన ప్రభుత్వాన్ని ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని ఎమ్మెల్సీ జోస్యం చెప్పారు. అనంతరం పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ అన్నదానాన్ని ఎమ్మెల్సీ అరుణ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 1590 టన్నుల యూరియా పంపిణీ



**జగ్గయ్యపేట, సెప్టెంబర్2, మేజర్ న్యూస్ :** జగ్గయ్యపేట సహాయ వ్యవసాయ సంచాలకుల వారికి ప్రభుత్వం నుండి రైతుల కోసం ఆగస్టు నెల మాసానికి గాను 2030 టన్నుల అవసరం ఉండగా సుమారు 1586 టన్నుల యూరియా అందిందని సహాయ వ్యవసాయ సంచాలకులు సి. భవాని మీడియాకి తెలియజేయడం జరిగింది.జగ్గయ్యపేట నియోజకవర్గంలో 26 సొసైటీ లలో 14 సొసైటీలకు 516.6 టన్నుల యూరియా అందటం జరిగిందని,ఇంకా 155 టన్నుల యూరియా త్వరలో వస్తుందని ఆమె తెలియజేసారు.ఇప్పటికే 40 మంది డీలర్లలలో 31 మంది డీలర్లకు 1025 టన్నుల యూరియా అందగా,ఇంకా 80 టన్నుల యూరియా త్వరలో వస్తుందని అన్నారు.సాగు విస్తీర్ణాన్ని బట్టి యూరియా ఇవ్వడం జరుగుతుందని, యూరియా బస్తా ఖరీదు 267 రూ ల నగదు గా ఉందన్నారు. ఇప్పటికే షోకాజ్ నోటీసులు ఇచ్చి గంద్రాయి గ్రామంలో గల డీలర్ల లైసెన్స్ లు రద్దు చేసామన్నారు.కొన్ని సొసైటీలు, డీలర్లు కలుపుకొని 6 ఎ కేసులు సైతం నమోదు చేయడం జరిగిందన్నారు.ఆగస్టు మాసానికి రావాల్సిన యూరియాలో ఇంకా సుమారు 250 టన్నుల యూరియా అవసరమై ఉందని, సొసైటీ లు, డీలర్లు రైతులకు యూరియాని ఆధారాలను పరిశీలించి యూరియాని అమ్మాలని,కృత్రిమ కొరత సృష్టించిన లేక ఇతర వస్తువులు యూరియాతో పాటు కొనాలని తెలియజేసిన,యూరియా కొన్న దానికి బిల్లులు ఇవ్వకపోయిన అట్టి వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె తెలియజేసారు.

## ఉత్తమ కుమార్ రెడ్డిని కలిసిన చల్లపల్లి కాంగ్రెస్ నేతలు



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** తెలంగాణ మంత్రి ఉత్తమ్కుమార్‌రెడ్డిని చల్లపల్లి కాంగ్రెస్ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. చల్లపల్లి మండలం రామానగరంలో ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన మంత్రి ఉత్తమ్కుమార్‌రెడ్డిని సీనియర్ కాంగ్రెస్ నాయకులు, వార్డుసభ్యుడు మీర్ రిజ్వాన్ నేతృ త్వంలో కాంగ్రెస్ నేతలు కొండేటి భాస్కరరావు ప్రభృతులు కలిసి పార్టీ కండువా కప్పి సత్కరించారు. మాజీ ఎంపీపీ యార్లగడ్డ లంకబాబు కాంగ్రెస్ నేతలను మంత్రికి పరిచయం చేశారు.

## బ్యాంక్ మేనేజర్‌కు సన్మానం



**ఏ కొండూరు, మేజర్ న్యూస్:** మండలంలోని చీమలపాడు ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ లో విధులు నిర్వహిస్తున్న బ్యాంక్ మేనేజర్ రవితేజ కు వివోఏలు శాలువాలతో పూలదండలతో ఘనంగాసన్మానించారు. చీమలపాడు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకులో మేనేజర్‌గా సంవత్సరకాలం విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న సందర్భంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వివో ఏలు ఆళ్ల ఉమాదేవి, మరీదు కుమారి, కృష్ణకుమారి, టి విజయలక్ష్మి, నాగరత్నం,రఘు, షేక్ఆయేషా, ఎండికనీజ్ ఫాతిమా పాల్గొన్నారు.

## ప్రాణాంతకంగా మారిన ఈ గొయ్యిని త్వరగా పూడ్చాలి



**పెనుగంచిప్రోలు,సెప్టెంబర్ 2,మేజర్ న్యూస్ :** పెనుగంచిప్రోలు మండలం కొన కంచి గ్రామంలో రజక బజారున మూడు రోడ్ల కూడలిలో ప్రాణాంతంగా మారినటువంటి ఈ గుంతను పూడ్చకపోవడం చేత అనేక మంది నరకయాతన చెందుతున్నారు. అటువైపు స్కూలు బస్సులు రావడం, పాఠశాలకు వెళ్లడం, దేవాలయం ఉండటం,మరియు వివిధ పనులపై రైతులు ఆయా పొలాలకు వెళ్తూ ఉంటారు. చీకటిపడ్డది అంటే ఏ క్షణం ఏం జరుగుతుందోనని గుండెల్లో భయం పెట్టుకొని బతుకు జీవుడా అంటూ ఆ ప్రాంతంలో సంచరించాలి. పొలాల వైపు వస్తున్న గేదలు ఆ గుంతలో పడిపోయి ఎలాంటి ఆపద సంభవిస్తుందోనని రైతులు గుసగుసలాడుతున్నారు.వెంటనే పంచాయతీ అధికారులు చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## గొట్టుముక్కలలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**కంచికచర్ల సెప్టెంబర్ 2 మేజర్ న్యూస్ :** గొట్టుముక్కల గ్రామంలో డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్, స్వర్గీయ నందమూరి హరికృష్ణ పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వేణుగోపాల స్వామి ఆలయం ఎదురుగా టీడీపీ దిమ్మె వద్ద కూటమి నాయకులు ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కంచికచర్ల ఏఎంసీ చైర్మన్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కోగంటి బాబు హాజరయ్యారు. తెలుగుదేశం నాయకులు,కార్యకర్తల తో కలిసి కోగంటి బాబు కేకు కట్ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. గ్రామస్తులు భారీగా అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**జి కొండూరు మేజర్ న్యూస్ :** జి కొండూరు పంచాయతీ ఆఫీస్ సెంటర్‌లో జనసేన పార్టీ జి.కొండూరు మండల అధ్యక్షులు వై ఎల్ నరసింహారావు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ మైలవరం జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల రామ్మోహన్ రావు గాంధీ జనసేనాని పుట్టినరోజు సందర్భం గా కేక్ కట్ చేసి ఆడవారికి చీరలు బహుకరించారు. ఈ యొక్క కార్యక్ర మంలో మండల పరిధిలో ఉన్నటువంటి అన్ని గ్రామాల కూటమి నాయకులు పాల్గొన్నారు.

# తెలుగుకు ఉన్నతస్థానం కల్పించేలా తెలుగు భాషా కోవెల ఏర్పాటు అభినందనీయం





**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** చల్లపల్లి విజయా అకాడమీలో తెలుగు భాషాభివృద్ధి కోసం ఏర్పాటుచేసిన తెలుగు భాషా కోవెల (తెలుగు ల్యాబ్) ప్రత్యేక తరగతి గదిని మంగళవారం ఏపీ అసెంబ్లీ ఎథిక్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ప్రారంభించారు. తెలుగుతల్లి, గిడుగు రామమూర్తి, మండలి వెంకట కృష్ణారావుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, భాష నశిస్తే జాతి నశిస్తుందన్న విషయాన్ని ప్రతిఒక్కరూ గురె రగాలన్నారు. పరభాష, పర సంస్కృతి వ్యామోహం పెరిగిపోవటం దురదృష్టకరమన్నారు. ఆంగ్ల మాధ్యమానికి వ్యతిరేకం కానవసరం లేదనీ, తెలుగుతోపాటు అంతర్జాతీయ భాష ఆంగ్లభాషను, జాతీయ భాష హిందీని నేర్చుకోవాలన్నారు. మాతృభాషలో ప్రావీణ్యత సాధిస్తే అన్నిభాషలు అలవోకగా నేర్చుకోవచ్చని తెలిపారు. తెలుగుకు ఉన్నతమైన స్థానం కల్పించాలని చైర్మన్ గొర్రెపాటి రంగనాధబాబు ఆలోచనలకు అనుగుణంగా తెలుగు భాషాకోవెల ఏర్పాటుచేయటం అభినందనీయమన్నారు. ఐక్యరాజ్యసమితిలో ఉన్నతస్థానం లో పనిచేసిన ఆర్థికవేత్త డా. వేమూరి వెంకట రామనాథం తెలుగులో మహా కవి అనీ, చల్లపల్లికి చెందిన ఆయన ఇంటికి గాంధీజీ సైతం వచ్చారన్నారు. సుప్రసిద్ధ వైద్యులు డాక్టర్ కాకర్ల సుబ్బారావు చల్లపల్లి రాజా కళాశాలలో చదివారని గుర్తుచేశారు. తెలుగుమాధ్యమంలో చదివిన ఎందరో ఆంగ్లంపై పట్టుసాధించి ఎదిగారని తెలిపారు. వేల ఏళ్ల తెలుగు సాహిత్యాభివృద్ధి చేసి ప్రాచీనభాషగా తెలుగు వర్థిల్లేందుకు ఎందరో మహనీయులు కృషిచేశారని కొనియాడారు. చల్లపల్లి విజయా అకాడమీ ఉన్నత విలువలతో మంచి కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవుతుందనీ, వరదల సమయంలో అధికమొత్తం సహాయం చేయటంతోపాటు చిన్ననాటి నుంచే పిల్లల్లో సేవాభావం అలవాటుచేశారని ప్రశంసించారు.కరస్పాండెంట్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ, సభాధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ నాగళ్ల భీమారావు మాట్లాడుతూ, తెలుగు ల్యాబ్ ఏర్పాటుచేయాలని చైర్మన్ గొర్రెపాటి రంగనాధబాబు కోరిక అన్నారు. తెలుగు భాషా కోవెల పేరుతో ఏర్పాటుచేసిన తెలుగు ల్యాబ్లో తెలుగుభాషాభివృద్ధికి కృషిచేసిన మహనీయుల చిత్రపటాలు, వారి వివరాలు, తెలుగు సామెతలు, సూక్తులు, పద్యాలు, ఎన్నో మంచి విషయాలను పొందుపరిచినట్లు తెలి పారు. ఈ సందర్భంగా మల్లంపాటి తుషార తెలుగుతల్లి వేషధారణలో అలరించింది. మేరుగు లాలిత్య, అబ్దుల్ అక్సా ఫాతిమా, వెన్న హేనికలు తెలుగు పాటలు, పద్యాలు ఆలపించారు. తెలుగు భాషా కోవెల ప్రత్యేక తరగతి గది విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో డి.జవహర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదల జీవితాల్లో వెలుగులు నింపిన మండలి వెంకటకృష్ణారావు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన మండలి వెంకట కృష్ణారావు నేటి తరానికి ఆదర్శనీయులని జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం అవనిగడ్డ వంతెన సెంటరులో ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంవీ కృష్ణారావు విగ్రహానికి నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, కూటమి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మత్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యా శాఖ మంత్రిగా ఎంవీ కృష్ణారావు ఉమ్మడి రాష్ట్రంలో పేద విద్యార్థుల కోసం అనేక హాస్టళ్లు ఏర్పాటు చేశారన్నారు. ఉన్నత విద్య కోసం యూనివర్సిటీలు ఏర్పాటు చేశారన్నారు. విద్యా శాఖలో విప్లవాత్మక నిర్ణయాలతో విద్యాభివృద్ధికి, విద్యా ఫలాలు పేద విద్యార్థులకు చేర్చిన విద్యా ప్రదాత అన్నారు. మండలి వెంకట కృష్ణారావు శత జయంతి నిర్వహణ కమిటీ, గాంధీ క్షేత్రం కమిటీ, మండలి అభిమానుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గాంధీ క్షేత్రం కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, బచ్చు వెంకట్ నాథ్ ప్రసాద్, టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, ఎంపీటీసీలు బొప్పన భాను, కటికల వసంత్, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, టీసీ అధ్యక్షులు రేపల్లె రవీంద్ర, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, కూటమి నాయకులు బండే రాఘవ, యలవర్తి రాజ నాగ మునేశ్వరరావు (చిన్నా), చందన రంగారావు, అన్నపరెడ్డి వెంకటస్వామి, గుడివాక శివరావు, బచ్చు శ్రీహరి, మత్తి శివపార్వతి, తుంగల లక్ష్మి, కూరాకుల శివప్రసాద్, భోగిరెడ్డి బుజ్జిబాబు, మండలి వెంకటేశ్వరరావు, దామెర్ల సతీష్, యలవర్తి ఆది, మైలా హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ కార్యక్రమాల్లో వైఎస్సార్ నూతన ఒరవడి తీసుకొచ్చారు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఆరోగ్యశ్రీ, ఫీజు రీఎంబర్స్మెంట్, 108 వంటి సంక్షేమ పథకాలు అమలు చేయడం ద్వారా వైఎస్ రాజశేఖరరెడ్డి తన పాలనలో నూతన ఒరవడి సృష్టించారని మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. స్థానిక వైఎస్సార్సీపీ కార్యాలయం వద్ద మంగళవారం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం వద్ద, వంతెన సెంటర్లో వైఎస్ విగ్రహానికి సింహాద్రి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవాడు చదువుకోవాలి, పేదలందరూ ఆరోగ్యంగా ఉండాలి అనే ఉద్దేశ్యంతో వైఎస్సార్ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. రాజశేఖరరెడ్డి లాంటి ముఖ్యమంత్రిగా ఉండాలని ప్రజలంతా ఆకాంక్షిస్తున్నారని, ఆయన ఆశయాలను అమలు చేయగల నాయకుడు వైఎస్ జగన్మోహన్రెడ్డి ఒక్కరే అన్నారు. మళ్ళీ ఆయన పాలన రావాలని రాష్ట్ర ప్రజలంతా ఎదురు చూస్తున్నారని చెప్పారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో రోగులకు పండ్లు రొట్టెలు, పంపిణీ చేశారు. వైద్యశాలలో వసతులు, వైద్యసేవల గురించి సింహాద్రి కొంతమంది రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తుంగల సుమతి, జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, పార్టీ పంచాయితీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, ఎస్సీసెల్ నాయకులు నలుకుర్తి రమేష్, గుర్రం బసవయ్య, నలుకుర్తి పృథ్వీరాజ్, పార్టీ నాయకులు రాజనాల మాణిక్యాలరావు, గాజుల జైగోపాల్, పులిగడ్డ, దక్షిణ చిరువోలులంక సర్పంచ్లు దాసరి విజయకుమార్, సనకా సుబ్రహ్మణ్యంతో పాటు పలువురు ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** జాతీయ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆది రామ్మోహన్రావు నేతృత్వం లో మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద ఘన నివాళులు అర్పించారు. మంగళ వారం స్థానిక బస్టాండ్ సెంటర్లోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో గొల్ల వెంకట సుబ్బారావు తో పాటు పలువురు వైయస్సార్ అభిమానులు, కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు.



## వడ్లమన్నాడులో వైఎస్సార్ కు ఘననివాళులు

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు మండలం వడ్లమన్నాడు గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పుష్ప మాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి కటికల జ్యోతి లతా ప్రవీణ్, ఎంపీటీసీ మండా దిలీప్ కుమార్, మాజీ కొండలమ్మ గుడి చైర్మన్ శేషం గోపి, మాజీ బ్యాంకు ప్రెసిడెంట్ పెన్నేరు నాగభూషణరావు, గ్రామపంచాయతీ సభ్యులు తోటసుబ్బయ్య, సోడాభత్తిన ప్రసాదు, చిలుకోటి రాము, మోదుగుముడి శివాజీ, తోటరామనాచారయ్య, మన్నెం వీరయ్య, పామర్తి హరిబాబు, కొన తం దేవరాజు, పరిశి పో గు బాలయ్య, కటికల యాకోబు కాగిత పూజారి, తాత వెంకటేశ్వరరావు, తోట వెంకటేశ్వరరావు, తోట అర్జున్ రావు,అడపా గోపాలకృష్ణ, కొంగ చెర్ల సర్పంచ్ లోయ ఆంజన యులు కంచర్లపల్లి పిచ్చియ్య, మండా వీర వెంకట దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ పెద్దలు గ్రామస్తులు విరివిగా పాల్గొని దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డికి అంజలి ఘటించినారు.

## ధ్యానంతో ఆత్మానందం పొందవచ్చు



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** ధ్యానంతో ఆత్మానందం పొందవచ్చునని లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ వై.పి.సి.ప్రసాద్ అన్నారు. బ్రహ్మర్షి పితామహ పత్రిజీ దివ్య ఆశీస్సులతో మంగళవారం గుడ్లవల్లేరు ఆత్మ విద్య పిరమిడ్ ధ్యాన మందిరం 4వ పిరమిడ్ వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుతుకున్నారు. ముఖ్య అతిథిగా బ్రహ్మర్షి జక్కా రాఘవరావు హాజరైన ధ్యాన ప్రియులకు ఉపదేశం చేశారు. గుంటూరు ధ్యాన రత్న లక్ష్మణరావు, కష్ణాజిల్లా ప్రెసిడెంట్ రాజకుమారి, పిరమిడ్ నిర్మాణ కర్త ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ పింఛను పెంపుతో పేదలకు జీవం



**గుడ్లవల్లేరుమేజర్ న్యూస్ :** పేదరికంలో ఉన్న వద్ధాప్య, వితంతు, వికలాంగులకు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి రూ.70నుంచి రూ.200కు పెంపొందించిన ప్రభుత్వ పింఛనుతో జీవం పోశారని వైఎస్సార్ సీపీ దివ్యాంగుల విభాగ రాష్ట్ర అధ్యక్షుడు బందెల కిరణ్ రాజ్ అన్నారు. మంగళవారం మామిడికోళ్లలోని మహానేత వర్ధంతిని పురస్కరించుకుని వైఎస్సార్ విగ్రహానికి ఆయన గ్రామస్తులతో పాటు నివాళులర్పించారు. గతంలో గ్రామంలో ఎవరైనా చనిపోతేనే పింఛనును ఇచ్చే విధంగా పాలన ఉండేదని గుర్తు చేశారు. వైఎస్సార్ అధికారంలోకి వచ్చాక అర్హులైన పేదలందరికీ పింఛన్లు ఇచ్చి గుండెల్లో స్థిర స్థాయిగా నిలిచిపోయారన్నారు.

## రామచంద్రపురం గణనాథుడి లడ్డూ రూ.66 వేలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రామచంద్రపురం గ్రామంలో ఏర్పాటు చేసిన గణనాథుడి నిమజ్జన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. కమిటీ సభ్యులు నిర్వహించిన లడ్డూ వేలం పాటలో స్వామి వారి లడ్డూను భక్తుడు కమ్మిలి రాంమోహనారావు రూ.66వేలకు దక్కించు కున్నాడు. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

# పల్లా సాగర్ ఆధ్వర్యంలో అన్నసమారాధన





**కృష్ణలంక మేజర్ న్యూస్ :** స్థానిక రాణిగారితోటలో తెలుగు దేశం పార్టీ నాయకులు పల్లా సాగర్ ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా చలువ పందిరిని ఏర్పాటు చేశారు. 7వ రోజైన మంగళవారం పూజా కార్యక్రమాలకు ముఖ్య అతిధిగా తూర్పు నియోజకవర్గ యువ నాయకులు గద్దె క్రాంతి పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చుట్టు పక్కల నివసించే ప్రజలు ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 17వ టీడీపీ డివిజన్ అధ్యక్షులు రాయరంగమ్మ, తెలుగుదేశం పార్టీ నాయకులు కొప్పోలు శ్రీనివాస్, వెన్న శివశంకర్, మొకర లక్ష్మీ, అమీనా, పండు, రమీజా, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ మేయర్ శైలజ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ వర్ధంతి కార్యక్రమం





**విజయవాడ మేజర్ న్యూస్ :** దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల హృదయాల్లో ఈరోజు వరకు చిరస్థాయిగా ఉన్నారని విజయవాడ డిప్యూటీ మేయర్ అవుతూ శైలజ రెడ్డి పేర్కొన్నారు. దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా విజయవాడ కృష్ణ హోటల్ సెంటర్ వద్ద విజయవాడ డిప్యూటీ మేయర్ శైలజ రెడ్డి ఆధ్వర్యంలో అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా వైఎస్ఆర్ కు ఈరోజు వరకు అభిమానులు ఉన్నారని, ఆయన ఆశయాలను తూచా తప్పకుండా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాటిస్తున్నారని తెలిపారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా దివంగత వైఎస్ఆర్ పాలన సాగించారని తెలిపారు. 108, ఆరోగ్యశ్రీ ద్వారా ప్రజలకు ఎంతో మేలు చేసిన మహనీయులు వైయస్సార్ అన్నారు. ప్రజలకు మేలు చేసే విధంగా పాలన ఉండాలని, ప్రజలను మోసం చేసే విధంగా చంద్రబాబు పాలన సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, వైసీపీ రాష్ట్ర ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు పూనూరు గౌతమ్ రెడ్డి, వైసిపి నేత అవుతు శ్రీనివాసరెడ్డి, వైసిపి కార్పొరేటర్లు తదితరులు పాల్గొని వైఎస్ఆర్ కు నివాళులు అర్పించారు.

## ఆరోగ్యశ్రీ ప్రధాత మహానేత డాక్టర్ వైఎస్సార్

**ఘంటసాల, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొడాలి ప్రధాన సెంటర్‌లో వైయస్ఆర్ 16వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసిన యువ నాయకులు సింహాద్రి వికాస్ పాటు వైసిపి నాయకులు ఘన నివాళులర్పించారు. యువ నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి రైతు రాజు అని పరిపాలన కొనసాగించిన మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి అని పేద ప్రజల ఆరాధ్య దైవం అని, ఆరోగ్యశ్రీ ప్రధాత అలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేశారని, వారి పేరు తెలుగు వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని



ఆయన తెలిపారు. వివిధ హోదాలలోని ప్రజా ప్రతినిధులు వివిధ విభాగాల్లోని పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు వైయస్ఆర్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పవన్ స్ఫూర్తితోనే సేవా కార్యక్రమాలు

## అమ్మిశెట్టి వాసు ఆధ్వర్యంలో ఘనంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**విజయవాడ మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ అమ్మిశెట్టి వాసు ఆధ్వర్యంలో ఘనంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను పురస్కరించుకుని ప్రభుత్వాసుపత్రి కొత్త ప్రాంగణంలో రోగులకు దుప్పట్లు, పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. జనసేన ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్, పార్టీ నేతలు అమ్మిశెట్టి వాసు, మండలి రాజేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను అభిమానులు పార్టీ శ్రేణులు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. సేవకు మారుపేరు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అని తెలిపారు. వివిధ రకాల సామాజికసేవా కార్యక్రమాల ద్వారా పవన్ కళ్యాణ్ ప్రజలకు చేరువయ్యారన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని పార్టీ నాయకులు అభిమానులు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. నిజాయితీ నిబద్ధతతో పవన్ అందిస్తున్న సేవలు దేశ రాజకీయాల్లో చరిత్ర సృష్టించనున్నాయన్నారు. పార్టీ పార్లమెంటరీ ఇంచార్జ్ అమ్మిశెట్టి వాసు, జనసేన నేత మండలి రాజేష్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్‌ను స్ఫూర్తిగా తీసుకొని తను సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాన న్నారు. కొత్త ఆసుపత్రిలో రోగులకు పండ్లు దుప్పట్లు బ్రెడ్ పంపిణీ చేశామని తెలిపారు .పవన్ కళ్యాణ్అ డుగుజాడల్లో పయనిస్తామని, దుర్గమ్మ దీవెనలతో పవన్ కళ్యాణ్ నిండు నూరేళ్లు జీవించాలని, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంఎస్ఐడి చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాస్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్ , జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి కిరణ్ విజయవాడ నగర ఉపాధ్యక్షులు కామల్ల సోమనాధం నగర కమిటీ సభ్యులు గిరిజన అధ్యక్షులు డివిజన్ కమిటీ సభ్యులు వీర మహిళలు పాల్గొన్నారు.





## పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా గద్దె క్రాంతి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**విజయవాడ తూర్పు, మేజర్ న్యూస్ :** మంగళవారం ఉదయం విజయవాడ తూర్పు నియోజకవర్గంలోని 3వ డివిజన్ రామచంద్రనగర్ టీడీపీ కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు కూటమి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడిపి ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ముఖ్య అతిథిగా హాజరై, కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జనసేన నాయకుడు అమ్మిశెట్టి వాసు ప్రత్యేక అతిథిగా హాజరై, ఆపిల్ ట్రస్ట్ విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో భాగంగా టీడీపీ యువ నాయకుడు గద్దె క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రక్తదాన శిబిరం ఏర్పాటు చేయబడింది. శిబిరాన్ని ఆయన స్వయంగా ప్రారంభించి, రక్తదానం చేశారు. అనేక మంది యువత రక్తదానంలో పాల్గొని సేవా కార్యక్రమానికి తోడ్పడ్డారు. ఈ సేవా కార్యక్రమాలను గద్దె రమేష్, గుత్తికొండ కృష్ణమోహన్, తాడి బాబు రావు, సునీల్, బండి కొమలి పర్యవేక్షించి సమర్థవంతంగా నిర్వహించారు. వీరందరికీ గద్దె క్రాంతి కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొప్పన భవ కుమార్, తూమాటి ప్రేమ్ నాథ్, బుచ్చి రాంప్రసాద్, బండిరెడ్డి రామకృష్ణ, చెన్నుపాటి గాంధీ, ఫిరోజ్, ముమ్మనేని ప్రసాద్, సునీల్, అడపా నాగేంద్రల, యలమంచిలి పండులతో పాటు పెద్ద ఎత్తున కూటమి పార్టీల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోడూరు ప్రధాన సెంటర్లో డిప్యూటీ సీఎం పుట్టినరోజు వేడుకలు



**కోడూరు మేజర్ న్యూస్ :** కోడూరు ప్రధాన సెంటర్లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో జనసేన పార్టీ అధ్యక్షుడు కొణిదెల పవన్ కళ్యాణ్‌కి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ యువనాయకులు వెంకట్రామ్ కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా యువ నాయకులు మండలి వెంకట్రామ్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ సేవా భావం మీ అందరికీ తెలుసని అన్నారు ఆయన ఎవరికీ ఏ కష్టం వచ్చిన ముందు ఉంటారని మండలి వెంకట్రామ్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు, మర్రే గంగయ్య, జనసేన టౌన్ ప్రెసిడెంట్ కోట రాంబాబు, కోడూరు పిఎసిఎస్ చైర్మన్ కోతబోయిన కరుణ్ కుమార్, సీతారత్నం సాయిబాబు, కోటం నాయకులు పాల్గొన్నారు.

## టీడీపీ పార్టీ కార్యాలయంలో..



**కోడూరు మేజర్ న్యూస్ :** కోడూరు మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు బండే శ్రీనివాసరావు ఆధ్వర్యంలో టీడీపీ పార్టీ కార్యాలయంలో పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోడూరు మండలం టీడీపీ నాయకులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.


విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య నందు నందిగామ, నందిగామ రూరల్, వీరులపాడు, చందర్లపాడు మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999